ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## అంగన్వాడీల కు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..

### పదవీ విరమణ పొందే టీచర్‌కు రూ.రెండు లక్షలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:** అంగన్‌వాడీ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లకు పదవీ విరమణ ప్రయోజనాలను అందజేస్తామన్నారు. ఈ మేరకు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. 'అమ్మ మాట %-% అంగన్ వాడీ బాట'లో భాగంగా హైదరాబాద్ రహ్మత్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్‌కు రూ.2 లక్షలు, హెల్పర్‌కు రూ.లక్ష రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందజేస్తామన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో జీవో విడుదల చేస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన సంగతి తెలిసిందే.

బుధవారం 17 జులై2024





రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కు లింకు పెట్టొద్దు.. సీఎం కీలక ఆదేశాలు 2లో



మొన్న ఎలుక.. నిన్న పిల్లి.. జేఎన్టీయూహెచ్ హాస్టల్లో.... 2లో



సుట్టాల నోటిదూల... రైలు కిందపడి నవ దంపతులు సూసైడ్!... 3లో



ఐక్యరాజ్య సమితిలో ప్రధాని మోదీ ప్రసంగం.. 3లో

# రైతన్నలకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్

## ముందు రుణమాఫీ వాళ్లకే.. రేషన్ కార్డుపైనా ఫుల్ క్లారిటీ..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16** రూ.2లక్షల రుణమాఫీకి సంబంధించి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.. కొన్ని వివరణాత్మక అంశాలతో రుణమాఫీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది.. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి.. నోడల్ అధికారి నేతృత్వంలో రూ.2లక్షల రుణమాఫీ అర్హులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించింది. రేషన్ కార్డు ప్రమాణికంగా ముందుగా స్వల్పకాలిక రుణాలను మాఫీ చేస్తామని చెప్పింది.. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే.. రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ .. ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రుణమాఫీ మార్గదర్శకాలతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తే.. రేషన్ కార్డు ప్రామాణికతపై ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో ఈ వ్యాఖ్యలు చేశారు.

**ముందు లక్ష రుణ మాఫీ..**

రేపు 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రేపు సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది.

**రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం..: బీఆర్ఎస్**

రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొన్నారు. రేషన్ కార్డ్ తప్పనిసరి నిబంధనతో రైతులకు అన్యాయం జరుగుతుందని.. బీఆర్ఎస్ హయాంలో ఆంక్షల్లేకుండానే రుణమాఫీ చేసినట్లు తెలిపారు. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందన్నారు మాజీమంత్రి హరీష్‌రావు..



## సీఎం రేవంత్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు

### ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డంకు బీఆర్ఎస్ ఫిర్యాదు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16: ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరింపులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో మెజారిటీ వారికి వ్యతిరేకంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగించి కాంగ్రెస్‌లో చేరవలసి వచ్చింది. కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు విద్యాసంస్థలు, రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, వారిని భయపెట్టేందుకు సంబంధిత శాఖలను ఉపయోగించి బెదిరించారని ఆయన పేర్కొన్నారు. ఇద్దరు ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ప్రాణహాని ఉందని, కాంగ్రెస్‌లో చేరితేనే బతికేస్తామని పోలీసుల నుంచి హెచ్చరికలు అందాయని ఆయన పేర్కొన్నారు. బడే భాయ్ (ప్రధాని నరేంద్ర మోడీ) ప్రతిపక్ష నేతలను భయపెట్టడానికి ఈడీ, సీబీఐ వంటి కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించినట్లే, చోటే భాయ్ (ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి) మన ఎమ్మెల్యేలను బెదిరించడానికి ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు," అని ఆయన అన్నారు. గతంలో, ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, తరచూ ప్రొటోకాల్ ఉల్లంఘనలపై కూడా బీఆర్ఎస్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేసింది. రామారావు, సీనియర్ నేత టి హరీష్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ అసెంబ్లీలో స్పీకర్‌ను కలిశారు.స్పీకర్ ను కలసిన ఎమ్మెల్యేలతో మన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కూడా ఉన్నాడు

## తీహార్ జైల్లో కవితకు అస్వస్థత..వెంటనే ఆస్పత్రికి తరలింపు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 16: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణల కారణంగా ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో తీహార్ జైలు అధికారులు ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు తెలిసింది. ఆమెను దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు కవితపై ఉన్న సంగతి తెలిసిందే. దాదాపు ఐదు నెలల నుంచి కవిత జైలులో ఉండగా.. ఆమె బెయిల్ పిటిషన్లను కోర్టులు తోసిపుచ్చుతూ ఉన్నాయి. ప్రస్తుతం సీబీఐ, ఈడీ వేర్వేరు కేసులు నమోదు చేయగా.. ఆ రెండు కేసుల్లోనూ కవిత అరెస్టు అయ్యారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత తొలిసారిగా మార్చి 15న హైదరాబాద్ లో అరెస్ట్ అయ్యారు. ఈడీ ఈ అరెస్టు చేసింది. అనంతరం కవితను ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు అయిన రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అప్పటికే ఒకసారి అరెస్టు అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను.. ఏప్రిల్ 11న మరోసారి సీబీఐ ఇదే కేసులో అరెస్టు చేసింది. తొలుత ఈడీ కవితను అరెస్టు చేయగా.. తీహార్ జైలులో ఉన్న కవితను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్టు చేసింది. అయితే, ఈ అరెస్టులపై కవిత తొలి నుంచి న్యాయస్థానంలో పోరాడుతున్నారు. ఎన్నోసార్లు బెయిల్ కోసం ప్రయత్నిస్తూ పిటిషన్లు వేశారు. ప్రతిసారి అక్కడ ఆమెకు చుక్కెదురు అవుతూనే ఉంది.


## కేసీఆర్ పిటీషన్ పై సుప్రీం విచారణ..

# కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశం...

### వెంటనే జస్టిస్ నరసింహారెడ్డి రాజీనామా




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 16: తెలంగాణలో విద్యుత్ ఒప్పందాలపై జరుగుతున్న విచారణ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి తప్పుకున్నారు. విచారణ కమిషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ, కేసీఆర్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలోనే ఆయన లేఖ రాశారు. భోజన విరామ సమయంలో న్యాయవాది ద్వారా, కోర్టుకు తన లేఖ పంపారు.లేఖను న్యాయవాదులు, సుప్రీంకోర్టుకు అందించారు. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో మరొకరిని నియమించి ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారమే కమిషన్ విచారణ కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. వచ్చే సోమవారంలోపు నూతన ఛైర్మన్‌ను నియమిస్తామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు కేసీఆర్ వేసిన పిటిషన్‌పై సుధీర్ఘవాదనలు జరిగాయి.కక్ష సాధింపు ధోరణితోనే జ్యుడీషియల్? విచారణ : రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు ధోరణితోనే జ్యుడీషియల్? విచారణ జరుపుతున్నారని కేసీఆర్? తరపు లాయర్? వాదనలు మొదలుపెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత అత్యవసర పరిస్థితుల్లో పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్? కొనుగోలు చేయాల్సి వచ్చిందని సీజేఐ ధర్మాసనానికి చెప్పారు. ఎన్నికలకు ముందే ప్రస్తుత సీఎం ఆర్?టీఐ ద్వారా అనేక సమాచారాలు సేకరించి పెట్టుకున్నారని తెలిపారు. వాటి ఆధారంగా ముందస్తు ఆలోచనతోనే కక్షసాధింపు ధోరణితో ఇప్పుడు కమిషన్? వేశారన్నారు. విచారణ జరుపుతున్న కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్ పెట్టారని, కేసీఆర్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. ప్రెస్‌మీట్‌పై సీజేఐ ధర్మాసనం అభ్యంతరం వ్యక్తంచేసింది. కమిషన్ ఛైర్మన్ ప్రెస్‌మీట్‌లో, అభిప్రాయాలు వ్యక్తపర్చడం సరికాదని పేర్కొంది. విచారణ కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది.కమిషన్ ఛైర్మన్‌ను మార్చేందుకు, తెలంగాణ సర్కార్ అంగీకరించింది. మధ్యాహ్నం మరో పేరును వెల్లడిస్తామని, తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదులు అభిషేక్ మనుసింఘ్వీ, సిద్ధార్థ్ లూథ్రా తెలిపారు. ఈలోపే జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి, కమిషన్ ఛైర్మన్‌గా తప్పుకుంటూ లేఖ రాశారు. కొత్త ఛైర్మన్‌ను నియమించి విచారణ కొనసాగించుకోవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. సోమవారం లోపు నూతన ఛైర్మన్‌ను నియమిస్తామని ప్రభుత్వం తెలిపింది. తర్వాత కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ముగిస్తున్నట్లు సీజేఐ ప్రకటించారు.



నార్త్ ఇండియా టూర్‌లో భాగంగా మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని కలసిన బీజేపీ నేత ఏడెల్లి అజయ్ కుమార్ కుటుంబ సభ్యులు.

**- ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 16**

## అమ్మవారి ప్రత్యేక పూజలో కార్పొరేటర్ దూసరి లావణ్య



జీహెచ్ఎంసీ గోల్నాక డివిజన్ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన అమ్మవారి బోనాల జాతరలో స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

**- ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 16**

## ప్రముఖ న్యాయవ్వాది ముకుంద్‌రెడ్డి తల్లి సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 16: ప్రముఖ న్యాయవాది, నాంపల్లి క్రిమినల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శేగురు ముకుంద రెడ్డి తల్లి నీలమ్మ అనారోగ్యంతో ఈ నెల 7న తుదిశ్వాస విడిచింది. మంగళవారం అంబర్ పేట లో ఎస్ఆర్జీ ఫంక్షన్ హాల్లో నీలమ్మ సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై నీలమ్మ చిత్రపటం వద్ద నివాళు లర్పించారు.



# దేశం అండగా నిలుస్తోంది..

### అమర జవాన్లకు నివాళులర్పించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 16:జమ్ముకశ్మీర్‌లో గత సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు జవాన్లు వీరమరణం చెందారు. దోడా జిల్లాలోని డెస్సాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన వారిలో ఒక ఆర్మీ ఆఫీసర్, నలుగురు సైనికులు ఉన్నారు. వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం సంతాపం తెలిపింది. అమర జవాన్లకు కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు దేశం అండగా నిలుస్తోందన్నారు. "ఈరోజు జమ్మూలోని ఉ(ర్రర్ బగ్గి, దోడాలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో తమ ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన భారత ఆర్మీ సైనికులకు నివాళులు అర్పించాను.. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన మన సైనికుల కుటుంబాలకు దేశం అండగా నిలుస్తోంది." అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు.

మిగతా..

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 17 జులై2024




# తిరుమలలో వైభవంగా ఆణివార ఆస్థానం.. ప్రత్యేకతలేవంటే ..



ఇయ్యాల్టి న్యూస్, తిరుమల, జూలై 16:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆణివార ఆస్థానం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఘంటా మండపంలో ఆలయ పండితులు ఆణివార ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పుష్పపల్లకిపై మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆణివార ఆస్థానం సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది టీటీడీ. ప్రతి ఏటా సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది టీటీడీ. సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చిందని చెబుతారు. బంగారువాకిలి ముందు ఉన్న ఘంటా మండపంలో.. సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు

### కేబినెట్ భేటీ తర్వాత

# మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , జూలై 16: ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం కేబినెట్ సమావేశం జరిగింది.. పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. ఇక, మంత్రి మండలి సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో సమావేశం అయ్యారు సీఎం చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం నెల రోజుల పని తీరుపై చర్చించారు.. ప్రభుత్వం పూర్తిగా లోటు బడ్జెట్టులో ఉందని గ్రహించి మసలుకోవాలంటూ మంత్రులకు కీలక సూచనలు చేశారు.. హెచ్‌వోడీలతో సహా శాఖలకు సంబంధించిన అంశాలపై నెల నెల సమీక్షలు చేపట్టాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు.. తమ తమ శాఖలకు చెందిన పరిస్థితిని ప్రజలకు వివరించాలని మంత్రులకు సూచించారు.. మంత్రులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని చంద్రబాబు సూచనలు చేశారు.. పార్టీ కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉండాల్సిందేనని.. మరోసారి స్పష్టం చేశారు చంద్రబాబు.. అధికారాన్ని తలకెక్కించుకోవద్దని మంత్రులకు ఉద్భోదించారు ఏపీ సీఎం.. ఎమ్మెల్యేలతో పంతాలకు పోకుండా.. మంత్రులు సమన్వయంతో వెళ్లాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

### కేబినెట్ మీటింగ్ జరుగుతుండగా..

# సెక్రటేరియట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన పవన్ కల్యాణ్ సన్నిహితురాలు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , జూలై 16: ఏపీ రాజకీయాల్లో జనసేన పార్టీ నాయకురాలు కోట రుక్మిణి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారారు. ఏపీ కేబినెట్ మీటింగ్ జరుగుతున్న సమయంలో సచివాలయంలో కనిపించడంతో అంతా ఈమె గురించే చర్చించుకుంటున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అత్యంత సన్నిహితురాలిగా పేరున్న ఈమె.. మంత్రివర్గ సమావేశం జరుగుతున్న సమయంలో రావడం ఇప్పుడు అందర్నీ ఆకర్షిస్తోంది. అమరావతిలోని సచివాలయంలో ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో పాటు కొత్త ఇసుక పాలసీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై ఈ భేటీలో చర్చించి ఆమోదం తెలిపారు. కాగా, మంత్రివర్గ సమావేశం జరుగుతున్న సమయంలోనే జనసేన నేత కోట రుక్మిణి సచివాలయానికి వచ్చారు. మొదటి అంతస్తులో మీటింగ్ నడుస్తున్న సమావేశ మందిరం వైపు వెళ్లారు. అయితే కోట రుక్మిణి సచివాలయానికి రావడం ఇదే తొలిసారి కావడంతో తొలుత పోలీసులు ఆమెను గుర్తించలేదు. దీంతో ఆమెను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వెంటనే కోట రుక్మిణి ఎవరికో ఫోన్ చేశారు. అలా ఫోన్ మాట్లాడిన కొద్దిసేపటికే పవన్ కల్యాణ్ ఓఎస్డీ చాంబర్ నుంచి పోలీసులకు ఆదేశాలు వచ్చాయి. దీంతో ఆమెను లోపలికి అనుమతించారు. అయితే కీలక అంశాలపై కేబినెట్ భేటీ అయిన సమయంలో కోట రుక్మిణి సచివాలయంలోకి రావడంతో కారణం ఏమై ఉంటుందా అని ఏపీ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆమెకు ఏమైనా కీలక పదవి ఇచ్చే అవకాశం ఉందా? అని కూడా అనుమానిస్తున్నారు.

# జేఎన్టీయూహెచ్ హాస్టల్లో.. మొన్న ఎలుక.. నిన్న పిల్లి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16: రెండు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ ఇంజనీరింగ్ కాలేజ్ క్యాంపస్ లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చిన సంగతి అందరికీ విధితమే. హాస్టల్ మెస్ లో ఉన్న చెట్నీ పాత్రలో బతికున్న ఎలుక అటు ఇటు కదులుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడం గమనించి ఉంటాము. అయితే ఈ సంఘటన మరవకముందే జేఎన్టీయూహెచ్ లో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్య ధోరణి మరోసారి బయటపడింది. హైదరాబాద్ మహానగరంలో నుంచి జేఎన్టీయూ క్యాంపస్ హాస్టల్ లో తాజాగా ఓ పిల్లి కలకలం సృష్టించింది.

ఓ పిల్లి కాలేజీ క్యాంపస్ హాస్టల్ లో ఉన్న మజ్జిగ బకెట్లో తలపెట్టి తాగేసింది. ఇక మధ్యాహ్న భోజనం సమయంలో భోజనానికి వచ్చిన విద్యార్థులు ఈ ఘటనను చూసి వారి మొబైల్ లో రికార్డు చేశారు. ఆ తర్వాత ఆ వీడియోని సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. అది కాస్త వైరల్ గా మారింది. ఈ వీడియోని తాజాగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ షేర్ చేశారు. ఈ ట్వీటుకు " ఈ సారి జేఎన్టీయూ హైదరాబాద్ బాయ్స్ హాస్టల్ లో ఉన్న ఎలుకను వెతుక్కుంటూ పిల్లి వచ్చింది " అంటూ రాసుకొచ్చాడు. ఆ తర్వాత అదే పోస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు రీట్వీట్ చేశాడు. ఈ సందర్భంగా ఆయన జేఎన్టీయూలో ఎలుకలు పిల్లులకు నిలయంగా మారాయి అంటూ ప్రభుత్వాన్ని పరోక్షంగా విమర్శించారు. ప్రస్తుతం ఈ ట్వీట్ కాస్త నెట్టింట వైరల్ అవుతుంది. ఇక కేటీఆర్ పోస్టుకు సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురుస్తోంది. "ఎలుకను పట్టుకోవడానికి పిల్లి తెచ్చినట్లు ఉన్నారు అన్న.. ఎంతైనా ప్రజాపాలన కదా" అని నెటిజన్ సెటైరిక్ గా కామెంట్ చేస్తున్నారు.

# శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన తెలంగాణ జెన్ కో



ఇయ్యాల్టి న్యూస్, శ్రీశైలం, జూలై 16: శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణ జెన్‌కో ప్రారంభించింది. ఉదయం ఏపీ జెన్‌కో కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించగానే తెలంగాణ ఎడమగట్టు జల విద్యుత్ ఉత్పత్తిని అధికారులు ప్రారంభించారు. 2 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 12,713 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఏపీ కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 4 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ.. 15,919 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు అధికారులు. ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. అయితే.. శ్రీశైలం డ్యామ్‌కు ఇన్ ఫ్లో నిల్‌గా ఉంది. ఔట్ ఫ్లో 28, 436 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 812.30 అడుగులుగా ఉంది.. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 35.6802 టీఎంసీల నీటి నిల్వ ఉంది.. అయితే, జులై 15వ తేదీ దాటినా.. చెప్పుకో దగిన స్థాయిలో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు నీరు చేరడం లేదు.. దీంతో.. శ్రీశైలం ఎప్పుడు నిండుతుందా.. నాగార్జున సాగర్‌కు నీరు చేరేది ఎప్పుడు.. ఇలా దిగువ ప్రాజెక్టుల్లో నీటి కోసం.. రైతులు ఎదురుచూస్తున్నారు.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం డేట్ ఫిక్స్.. అధికారిక ప్రకటన వచ్చేసిందోచ్



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , జూలై 16: ఏపీలో మహిళలకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ అందించింది. ఉచిత బస్సు ప్రయాణం అమలుకు ముహూర్తం ఖరారు చేసింది. ఆగష్టు 15 నుంచి ఏపీలోని మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి హామీలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది ఏపీ ప్రభుత్వం. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ముందుగా పెన్షన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, తల్లికి వందనం లాంటి హామీలను ప్రారంభించిన ప్రభుత్వం.. ఇప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనుంది. ఇప్పటికే ఏపీఎస్ఆర్టీసీ అధికారులు.. కర్ణాటక, తెలంగాణలో ఈ పథకం అమలవుతున్న తీరుపై నివేదికలు కోరింది. రోజుకు ఎంతమంది మహిళలు ప్రయాణిస్తున్నారు.? ప్రభుత్వంపై ఎంతమేరకు భారం పడుతుంది.? అమలులో ఎలాంటి సమస్యలు వస్తాయి.? అనే అంశాలపై పూర్తిస్థాయిలో అధికారులు నివేదికలను సిద్ధం చేశారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం : భట్టి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16:కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 64 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. వీరి సంఖ్యను కోటికి పెంచి.. వారందరినీ కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో 340 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో 140 కోట్లు మొత్తంగా 480 కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాము.. ఈ రుణాలకు వడ్డీ 1566 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. మహిళలకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తుంది.. ఆర్థికంగా వారికి చేయూతనిస్తుందని, కొత్త విద్యుత్ పాలసీలో భాగంగా మహిళలను సోలార్ విద్యుత్ పైపు మళ్లించి ఆర్థికంగా ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు భట్టి విక్రమార్క. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు ఇప్పించి.. బ్యాటరీ బస్సులు కొనుగోలు చేయించి ఆర్థికంగా ప్రోత్సహించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

# బాలిక హత్య ఘటనపై ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా వివరణ



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , జూలై 16: ఏపీ నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో వాసంతి అనే బాలిక హత్యకు గురవడం తెలిసిందే. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తాజాగా ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలిపారు. పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో చిన్నారి వాసంతిపై పార్కు సమీపంలో ముగ్గురు బాలురు అత్యాచారం చేశారని వెల్లడించారు. అనంతరం ఊరి బయటకు తీసుకెళ్లి బాలిక గొంతు నులిమి హత్య చేశారని వివరించారు. ఘటన తర్వాత ఈ విషయాన్ని నిందితులు తమ కుటుంబ సభ్యులు, బంధువులకు చెప్పారని ఎస్పీ వెల్లడించారు. కాగా, నిందితులు బాలిక మృతదేహాన్ని బైక్ పై వనములపాడుకు తీసుకెళ్లారని, అక్కడ్నించి చిన్న తెప్పపై కృష్ణానదిలోకి తీసుకెళ్లి, మృతదేహానికి రాళ్లు కట్టి నదిలో పడేశారని వివరించారు. బాలిక మృతదేహం కోసం ముమ్మరంగా గాలిస్తున్నామని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ముచ్చుమర్రి రాజకీయాలతో బాలిక వాసంతి హత్య ఘటనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు.

# రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీకు లింకు పెట్టొద్దు.. సీఎం కీలక ఆదేశాలు..




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 16: రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని ఆరోగ్యశ్రీపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని తెలిపారు. రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. ఇందుకు సంబంధించి అధ్యయనం చేసి కొత్త జీవో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషికం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్ కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలని తెలిపారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

# వరుసగా మూడో రోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, జూలై 16:దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు కూడా లాభాల్లో ముగిశాయి. మంగళవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు మధ్యలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరకు మళ్లీ కొనుగోళ్లు జరగడంతో లాభాల్లో ముగిశాయి. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 52 పాయింట్లు లాభపడి 80,717కి చేరుకుంది. నిఫ్టీ 26 పాయింట్లు పుంజుకుని 24,613 వద్ద స్థిరపడింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 83.58గా ఉంది.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:హిందుస్థాన్ యూనిలీవర్ (2.70%), భారతి ఎయిర్ టెల్ (2.00%), టెక్ మహీంద్రా (1.13%), ఇన్ఫోసిస్ (1.09%), మహీంద్రా అండ్ మహీంద్రా (0.95%).టాప్ లూజర్స్:కోటక్ బ్యాంక్ (-2.11%), ఎన్టీపీసీ (-1.35%), రిలయన్స్ (-1.32%), అల్ట్రాటెక్ సిమెంట్ (-1.23%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-0.42%).





సుట్టాల నోటిదూల...

## రైలు కిందపడి నవ దంపతులు సూసైడ్!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 16 : నిజామాబాద్ జిల్లాలో యువజంట బలన్మరణానికి పాల్పడింది. దంపతులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. తమపై బంధువులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదని తెలియజేస్తూ వీడియో చిత్రీకరించి, ఆ సెల్ఫీ వీడియోను పోలీసులకు పంపించారు. అనంతరం ప్రాణాలను తీసుకున్నారు. వారిని కాపాడేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఈ దారుణ ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం ఫకీరాబాద్-మిట్టాపూర్ మధ్యలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..
నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం హెగ్డోలికి చెందిన అనిల్ (28), అదే మండలానికి చెందిన శైలజ (24)కు ఏడాది కిందట వివాహమైంది. ఎంతో సాఫీగా సాగిపోతున్న వీరి కాపురంలో బంధువులు చిచ్చుపెట్టారు. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూకు వెళ న్నట్లు దంపతులిద్దరూ కుటుంబీకులకు చెప్పి, సోమవారం ఇంటి నుంచి వెళ్లారు. అనంతరం తాను గతంలో ఓ తప్పు చేశానని, దాన్ని భర్త క్షమించినా బంధువులు సూటిపోటి మాటలతో చిత్రహింసలకు గురిచేస్తున్నారని దంపతులు ఇద్దరూ సెల్ఫీ వీడియోను చిత్రీకరించారు. వారు తమపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తట్టుకోలేక ఇద్దరం గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటున్నట్లు వీడియో చిత్రీకరించారు. అనంతరం ఈ వీడియోలను కోటగిరి ఎస్సై సందీప్‌కు పంపారు. ఈ వీడియో చూసిన ఆయన వెంటనే నవీపేట ఎస్సై యాదగిరిగౌడ్‌కు వీడియోతోపాటు వారి సెల్‌ఫోన్ నంబరు పంపి, అప్రమత్తం చేశారు. దంపతులు ఆత్మహత్య చేసుకునేందుకు గోదావరి వద్దకు వస్తున్నట్లు వీడియోలో చెప్పారు. ఆ సమాచారం ప్రకారం స్థానిక పోలీసులు బాసర వంతెన దగ్గరకు వెళ్లి మాటువేశారు. ఎంత గాలించినా జాడ కనిపించలేదు. దీంతో బాధితుల ఫోన్ నంబరును ట్రాక్ చేయగా ఫకీరాబాద్-మిట్టాపూర్ మధ్య ఉన్నట్లు తెలిసింది. వెంటనే నవీపేట ఎస్సై గుర్తించి అక్కడికి చేరుకునేటప్పటికే ఆలస్యమైంది. అనిల్, శైలజ.. ఇద్దరి మృతదేహాలు రైలు పట్టాలపై కనిపించాయి. దీనిపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. యువ దంపతులు ఆత్మహత్యతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## డబ్బులున్న మగాళ్లను ప్రేమలోకి దింపడం ఎలా చెప్పే ఉద్యోగం.... ఈమె సంపాదన తెలిస్తే షాకే



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:డబ్బున్న మగాళ్లను ఎలా ప్రేమలో దించాలో చెప్పడమే ఆమె ఉద్యోగం.. ఇక ఇలా పాఠాలు చెప్పినందుకు గానూ ఆమెకు వచ్చేది కోట్లలో జీతం. నమ్మలేకపోతున్నారు కదూ.! ఇది ముమ్మాటికీ నిజమండీ బాబూ.. సోషల్ మీడియాలో సంచలనానికి కేరాఫ్ అయిన ఈ యువతి ఉండే దేశం చైనా. ఇంతకీ మరి ఆ స్టోరీ ఏంటో చూసేద్దామా..చైనాలో లీచువాంకూ అనే మహిళ చాలా ఫేమస్. అక్కడ ఈమే చాలా పెద్ద సోషల్ ఇన్ఫ్లుయెన్సర్. ప్రతీ బంధమూ మన అవసరాలు తీర్చేందుకే.. పైగా పెళ్ళంటేనే ఆర్థికంగా మనం స్థిరపడేందుకు ఓ మార్గం అని నమ్మి.. ఇతరులకు పాఠాలు బోధిస్తోంది లీచువాంకూ. డబ్బు, బట్టలు, బియ్యం.. ఇలా అన్నీ కూడా పెళ్లి చేసుకుంటే దొరుకుతాయి.. మన అవసరాలు తీరుతాయని చెబుతోంది. ఇక ఆమె చెప్పే ఒక్కో సెషన్‌కు రూ. 13 వేల నుంచి రూ.1.16 లక్షల వరకూ వసూలు చేస్తోంది. ఇక ఇలాంటి పాఠాలు నేర్పిస్తే.. సోషల్ మీడియా చూస్తూ ఊరుకుంటుందా.. ఆమెపై బ్యాన్ విధించింది.
అయితేనేం సదరు మహిళ తగ్గేదేలే అన్నట్టుగా ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతూ.. తన ఫాలోవర్స్‌కు అందుబాటులో ఉంటూ కోట్లు కొల్లగొడుతోంది. ఇక చైనాలో ఈమెపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళలను తమను తాము లైంగిక వస్తువులా మారేందుకు ఆమె ప్రేరేపిస్తోందని కొందరు విమర్శిస్తుంటే.. మరికొందరు మగాళ్లను డబ్బులు తెచ్చే యంత్రాల మాదిరి చూస్తోందని మండిపడ్డారు. ఏదైతేనేం ఇలాంటి భిన్నాభిప్రాయాల మధ్య ఆమె మాత్రం చైనాలో సంచలనానికి కేరాఫ్‌గా మారింది.

## 11 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్ ...నిందితుల్లో బాలికతో సహా నలుగురు మైనర్లు..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 16:దేశంలో రోజుకు ఎక్కడో చోట అత్యాచార ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయ, పోక్సో వంటి కఠిన చట్టాలు ఉన్నప్పటికీ కామాంధుల తీరులో మార్పు రావడం లేదు. ఇదిలా ఉంటే మైనర్లు కూడా ఇలాంటి ఘటనలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగించే విషయం. తాజాగా మహారాష్ట్రలో 11 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితుల్లో నలుగురు మైనర్లు ఉన్నారు. నిందితులకు మరో బాలిక సహకరించినట్లు తేలింది. అంబర్‌నాథ్ పట్టణంలోని 11 ఏళ్ల బాలికని మరో బాలిక తనతో రావాలని నిందితులు ఉన్న ప్రాంతానికి తీసుకెళ్లింది. ప్రధాన నిందితుడు బాలికపై ఆటోరిక్షాలో అత్యాచారానికి పాల్పడ్డాడు. దీని గురించి ఎవరికి చెప్పొద్దని అతను బెదిరించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రధాన నిందితుడు కూడా మైనర్ అని పోలీసులు తెలిపారు. బాలిక ఘటనాస్థలం నుంచి పారిపోయి, ఘటన గురించి తల్లిదండ్రులకు చెప్పింది. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత కింద అత్యాచారం కేసు నమోదు చేశారు. పోక్సో చట్టం కింద నిందితులపై కేసు నమోదైంది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడైన మైనర్‌తో పాటు నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు వయోజన నిందితులను పోలీసు కస్టడీలో ఉంచామని, మైనర్ నిందితులను రిఫార్మ్ హోమ్‌కు పంపామని అంబర్‌నాథ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్ కలస్కర్ తెలిపారు.


## భర్త మరణంతో భార్య 'సతీ సహగమనంoooo'..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16: భర్త మరణించిన తర్వాత కనిపించకుండా పోయిన మహిళ 'సతీ సహగమనం' చేసిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ జిల్లా రాయగఢ్‌లో చోటు చేసుకుంది. ముందుగా భర్త అంత్యక్రియల సమయం నుంచి 58 ఏళ్ల మహిళ కనిపించకుండా పోయింది. దీనిపై చక్రధర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. గ్రామానికి చెందిన జైదేశ్ గుప్తా(65) ఆదివారం క్యాన్సర్‌తో మరణించాడు. అదే రాత్రి 11 గంటల ప్రాంతంలో ఆయన భార్య గులాబీ గుప్తా ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంతసేపైనా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. అయితే, ఆ తర్వాత ఆమెకు సంబంధించిన చీర, చెప్పులు, కళ్లజోడు ఆమె భర్త చితి దగ్గర కనిపించాయి. అక్కడ లభించిన వస్తువులను బట్టి ఆమె భర్త చితిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. చితి నుంచి ఫోరెన్సిక్ బృందం నమూనాలను సేకరించి పరీక్షలకు పంపింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ జరుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ట్రంప్‌ని చంపేందుకు కొన్ని గంటల ముందు షూటింగ్ ప్రాక్టీస్

### బుల్లెట్లు.. నిచ్చెన కొనుగోలు చేసిన నిందితుడు..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16:ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న సందర్భంలో యూఎస్ మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తున్న సమయంలో 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్ అనే నిందితుడు ట్రంప్‌పైకి కాల్పులు జరిపాడు. అయితే, అదృష్టవశాత్తు ట్రంప్ కుడి చెవిని తాకుతూ బుల్లెట్ వెళ్లడంతో బతికిపోయాడు. ఈ ఘటనలో ఇద్దరు గాయపడగా, ఒకరు మరణించారు. హత్యాయత్నానికి యత్నించిన నిందితుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపారు, ఘటన నుంచి ట్రంప్‌ని రెస్క్యూ చేశారు.ఇదిలా ఉంటే, ట్రంప్‌ని హత్య చేసేందుకు నిందితుడు చివరి 48 గంటలు షూటింగ్ ప్రాక్టీస్ చేసినట్లుగా విచారణ అధికారులు చెప్పారు. క్రూక్స్ మొత్తం 50 రౌండ్ల బుల్లెట్స్, ఒక నిచ్చెనని కొనుగోలు చేశారని చెప్పారు. నిందితుడు తన చివరి రెండు రోజులు బాగానే గడిపాడని సీఎన్ఎన్ నివేదించింది. క్రూక్స్ తన స్వస్థలమైన బెతెల్ పార్క్‌లోని షూటింగ్ రేంజ్‌కి వెళ్లాడని, అక్కడే షూటింగ్ ప్రాక్టీస్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఆ తర్వాతి రోజు 5 అడుగుల నిచ్చెనని కొనుగోలు చేశారని, దీని తర్వాత స్థానిక తుపాకీ దుకాణానికి వెళ్లి, కాల్పులకు ఉపయోగించిన రైఫిల్‌కి సంబంధించి బుల్లెట్లను కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ రైఫిల్‌ని నిందితుడు క్రూక్స్ తండ్రి 2013లో కొనుగోలు చేసినట్లు గుర్తించారు.

## ఐక్యరాజ్య సమితిలో ప్రధాని మోదీ ప్రసంగం.. ఎప్పుడంటే..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 16: ఐక్యరాజ్య సమితి 79వ తేదీన సర్వసభ్య ప్రతినిధి సభ అత్యున్నత స్థాయి సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే ఛాన్స్ ఉంది. ఈ అంతర్జాతీయ వేదికపై సెప్టెంబర్ 26న మోడీ ప్రసంగించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఐరాస విడుదల చేసిన ప్రొవిజినల్ జాబితాలో భారత ప్రధాన మంత్రి పేరు కూడా ఉంది. సెప్టెంబరు 24 నుంచి 30వ తేదీ వరకు ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. బ్రెజిల్ దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు స్టార్ట్ అవుతాయి. ఆ తరువాత అమెరికా అధినేత మాట్లాడుతారు.. సెప్టెంబర్ 26న తేదీ మధ్యాహ్నం భారత దేశాధినేత ప్రసంగం ఉంటుందని ఐరాస తమ జాబితాలో పేర్కొంది. అయితే, ఇది తుది జాబితా కాదు.. సమావేశాలకు హాజరయ్యే ప్రతినిధులు, షెడ్యూల్‌లో ఏమైనా మార్పులు జరిగే అవకాశం ఉంది.



## భర్త మద్యం తాగకుండా చేస్తానని...భార్యని రేప్ చేసిన తాంత్రికుడు




ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 16:భర్త మద్యపానం వ్యసనం నుంచి బయటపడేందుకు ఓ తాంత్రికుడిని ఆశ్రయించిన మహిళపై దారుణం జరిగింది. తాంత్రికుడు మహిళను బెదిరిస్తూ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. భర్త మందుతాగడం మానేయాలని కోరుతూ 30 ఏళ్ల మహిళ ఓ తాంత్రికుడిని సంప్రదించింది. అయితే, ఆచారమని చెబుతూ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా తనకు లొంగకపోతే 'ఆత్మలు' వెంటపడుతాయని బెదిరించాడు. తాంత్రికుడు పదేపదే తన వద్దకు మహిళను రావాలని కోరేవాడు. రెండు నెలలు పాటు జూలై 10 వరకు మహిళను లైంగికంగా వేధించాడు. చివరకు తన భర్తతో కలిసి సదరు మహిళ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండు నెలల పాటు తనను ఆర్థికంగా, లైంగికంగా దోపిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అయితే, భార్యభర్తలు ఇద్దరూ కూడా ఆత్మల ప్రభావంలో ఉన్నారని తాంత్రికుడు చెప్పడం గమనార్హం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మే 4, 2024లో గ్వాలియర్‌లోని ఉటైలా గ్రామంలో ఈ ఘటన జరిగింది. అఘాయిత్యం తర్వాత తనకు సహకరించకపోతే భార్యభర్తలపైకి చీకటి ఆత్మల్ని వదులుతానని బెదిరించాడు. నిందితుడైన క్షుద్ర తాంత్రికుడిని హర్ నారాయణ్ రాజౌరియాగా గుర్తించారు. జూలై 4న, మహిళ, ఆమె భర్త తాంత్రికుడి ఇంటికి వచ్చారు. భర్తకు భూతవైద్యం అవసరమని చెప్పి అతడిని వేరే గతిలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత వచ్చి భర్తకు ఆచారాలు పూర్తయ్యాయని, ఇప్పుడు నువ్వు కూడా ఆచారాలు చేయాలని మహిళకు చెప్పాడు. మహిళను వేరే గదిలోకి తీసుకెళ్లిన తాంత్రికుడు క్షుద్ర విద్యల పేరుతో ఆమెపై అత్యాచారం చేశాడు. దీనిని ఎవరికైనా చెబితే చేసిన కర్మలన్ని ఫలించవని చెప్పాడు.

# భద్రతా లోపాలకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత..

## దోడా ఉగ్రదాడి ఘటనపై రాహుల్

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 16:జమ్ముకశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ప్రధాన ప్రతిపక్షనేత, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. భారత సైన్యంపై ఉగ్రదాడులు పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఉగ్రదాడిలో అమరులైన సైనికులకు నివాళులర్పించిన రాహుల్.. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. 'ఈరోజు జమ్మూకశ్మీర్‌లో జరిగిన మరో ఉగ్రవాద ఎన్‌కౌంటర్‌లో మన సైనికులు వీరమరణం పొందారు. అమరవీరులకు నా నివాళి. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గత కొన్ని నెలలుగా జమ్మూకశ్మీర్‌లో భారత సైనికులపై ఉగ్రదాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. బీజేపీ తప్పుడు విధానాలే ఈ పరిస్థితికి కారణం. పదే పదే భద్రతా లోపాలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. ఇది ప్రతి దేశభక్తిగల భారతీయుడి డిమాండ్. ఉగ్రవాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి' అని రాహుల్ ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.
జమ్ముకశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం పొందారు. దోడా జిల్లాలోని దెసా అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో భారత సైన్యం, స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రరిస్టులు, భద్రతాసిబ్బందికి మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని దవాఖానకు తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరో ముగ్గురు జవాన్లు మరణించారని అధికారులు తెలిపారు. ఇక గడిచిన 32 నెలల కాలంలో జమ్మూ ప్రాంతంలో చోటు చేసుకున్న ఉగ్రదాడి ఘటనల్లో 48 మంది సైనికులు వీరమరణం పొందడం ఆందోళన కలిగిస్తోంది.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



## ప్రభాస్ 'కల్కి'.. ఓటీటీలోకి ఎప్పుడంటే..?

**చూసి ముర్వాలే**

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16: యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ కల్కి.. జూన్ 27న ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన అన్ని చోట్లా పాజిటివ్ టాక్‌ను తెచ్చుకుని థియేటర్ల వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. ఇప్పటికే ఈ మూవీ 1000 కోట్ల క్లబ్‌లో చేరింది.కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనే, దిశా పటాని, రాజేంద్రప్రసాద్, అన్నా బెన్, శోభనలు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా ఇంకా థియేటర్లలో విజయవంతంగా నడుస్తోంది.కాగా.. ఇక ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడెప్పుడు వస్తుందా అని చాలా మంది ఎదురుచూస్తున్నారు. వారు మరికొంతకాలం పాటు ఎదురుచూడాల్సి ఉంటుంది. థియేటర్లలో విడులైన 10 వారాల తరువాతే ఈ చిత్రం ఓటీటీలోకి రానుంది. అంటే సినిమా విడుదలైన రెండున్నర నెలల తరువాత మాత్రమే ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ లెక్కన సెప్టెంబర్ 2వ వారంలో ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ రానుంది. కల్కి మూవీ ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ దక్కించుకున్న విషయం తెలిసిందే. వైజయంతి మూవీస్ బ్యానర్ మీద అశ్వినీ దత్ తన కుమార్తెలు స్వప్న, ప్రియాంకలతో కలిసి ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మించారు.




### ప్రాచి తెహ్లాన్...

## బికినీలో లేటెస్ట్ పిక్స్ షేర్ చేసిన ఢిల్లీ బ్యూటీ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16: ప్రాచి తెహ్లాన్ గుర్తుందా? మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి 'మమాంగం' సినిమాలో నటించింది. ఆవిడ బికినీ స్టిల్స్ షేర్ చేశారు. ఆ హొయలు, ఆ సొగసులు చూడండి.



### 50 రోజుల్లో బిగ్‌బాస్ సీజన్ 8 మొదలు.. ఎప్పట్నుంచి అంటే..

## ఈసారి పార్టిసిపేట్ చేసే కంటెస్టెంట్స్..?




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16: బుల్లితెర రియాలిటీ షో బిగ్‌బాస్ మళ్ళీ వచ్చేస్తుంది. తెలుగులో కూడా ఈ రియాల్టీ షో బాగానే సక్సెస్ అయింది. ఇప్పటికే 7 సీజన్లు పూర్తిచేసుకోగా త్వరలో 8వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే బిగ్ బాస్ అభిమానులు 8వ సీజన్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే బిగ్‌బాస్ తెలుగు సీజన్ 8 త్వరలోనే, మరో 50 రోజుల్లోనే మొదలు కానుందని సోషల్ మీడియాలో నిన్నటి నుంచి వైరల్ అవుతుంది.సెప్టెంబర్ 1 ఆదివారం నుంచి బిగ్‌బాస్ సీజన్ 8 మొదలవుతుందని టాక్ నడుస్తుంది. ఇప్పటికే పలువురు కంటెస్టెంట్స్ ని ఫైనల్ చేసారని కొంతమంది పేర్లు కూడా వినిపిస్తున్నాయి. యాంకర్ రీతూ చౌదరి, వేణుస్వామి, నయని పావని, జబర్దస్త్ అప్పారావు, కుమారి ఆంటీ, ఓ సెలబ్రిటీ కపుల్.. ఇలా పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ ఎంతవరకు నిజమనేది షో మొదలయ్యేవరకు తెలీదు. అధికారికంగా బిగ్‌బాస్ నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన రాలేదు.ఎన్టీఆర్, నాని, నాగార్జున ఇప్పటివరకు బిగ్‌బాస్ కి హొస్ట్ లుగా వ్యవహరించారు. గత అయిదు సీజన్ల నుంచి మాత్రం నాగార్జునే హొస్ట్ గా వ్యవహరిస్తూ వస్తున్నారు. ఈ సారి కూడా నాగార్జుననే హొస్ట్ గా ఉండబోతున్నారని తెలుస్తుంది. మరి ఈ సారి ఎవరెవరు బిగ్‌బాస్ హౌస్ లోకి వస్తారో, ఎలాంటి టాస్కులు చేస్తారో, ఈ షోతో ఎంతమంది సెలబ్రిటీలుగా మారతారో చూడాలి. అయితే గత సీజన్ వివాదాల మయంగా నిలిచి సీజన్ విన్నర్ పల్లవి ప్రశాంత్ ని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## వావ్ త్రిప్తి డిమ్రి..యానిమల్ హీరోయిన్ బోల్డ్ ఫోటోలు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16: యానిమల్ సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయిన హీరోయిన్ త్రిప్తి డిమ్రి. ఆ తర్వాత అగ్ర హీరోల చిత్రాల్లో హీరోయిన్‌గా ఆఫర్లను అందుకొన్నది. ప్రస్తుతం ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యంత డిమాండ్, క్రేజ్ ఉన్న హీరోయిన్లలో ఒకరిగా ఆమె పేరు మార్మోగుతున్నది. తాజా ఆమె ఫోటోషూట్ వావ్ అనిపించేలా ఉన్నాయ్...



## రూ.50కే సినిమా చూడొచ్చు.. అది కూడా రిలీజ్‌కి ముందే..





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16: పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన వినోద్ కిషన్ పేకమేడలు సినిమాతో హీరోగా పరిచయమవుతున్నాడు. నటుడు రాకేష్ వర్రే క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో పేకమేడలు సినిమా తెరకెక్కింది. వినోద్ కిషన్ హీరోగా అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగి రాజ్, అనూష నూతల, గణేష్ తిప్పరాజు, నరేన్ యాదవ్.. పలువురు ముఖ్య పాత్రల్లో నటించారు.ఇప్పటికే పేకమేడలు సినిమా నుంచి టీజర్, సాంగ్స్, ట్రైలర్ రిలీజ్ చేసి మంచి అంచనాలు నెలకొల్పారు. పనిపాట లేకుండా జీవితంలో పగటి కలలు కంటూ భార్య సంపాదన మీద బతికే ఓ వ్యక్తి జాబ్ లో జాయిన్ అయి అక్కడ ఒక అమ్మాయి పరిచయమయితే తన లైఫ్ ఎలా మారింది? భార్యాభర్తల మధ్య గొడవలు ఎందుకొచ్చాయి అనే ఆసక్తికర కథని కామెడీ, ఎమోషనల్ గా చూపించబోతున్నారు. ఈ పేకమేడలు సినిమాకు ప్రమోషన్స్ కొత్తగా చేస్తున్నారు. ఈ సినిమా జులై 19న రిలీజ్ కాబోతుంది. అయితే ఇటీవల కొన్ని సినిమాలు రిలీజ్ కి ముందే పెయిడ్ ప్రీమియర్స్ వేస్తున్న సంగతి తెలిసిందే. సినిమా టికెట్స్ 200 నుంచి 500 ఉన్న సమయంలో పేకమేడలు సినిమా పెయిడ్ ప్రీమియర్ ని కేవలం 50 రూపాయలకే అందిస్తున్నారు. నేడు, రేపు, ఎల్లుండి.. సినిమా రిలీజ్ ముందు రోజు వరకు విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ లాంటి సిటీల్లో పలు చోట్ల ప్రీమియర్ షోలు వేస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం రిలీజ్ కి ముందే 50 రూపాయలకే పేకమేడలు సినిమా చూసేయండి. ఇప్పటికే కొన్ని ప్రీమియర్స్ మొత్తం సేల్ అయిపోయాయి కూడా.

## ఎద అందాలతో జాన్వీకపూర్.. క్లీవేజ్ షోతో హాట్ ఫోటోషూట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16: అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ మ్యారేజ్ ఈవెంట్‌లో జాన్వీ కపూర్ అందచందాలతో ఆకట్టుకొన్నారు.

జాన్వీ కపూర్ అందంగా ముస్తాబై.. పెళ్లిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.





## ఎద అందాల చూపిస్తూ... హాట్ హాట్‌గా ఆల్ఫా శార్వరీ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 16: బాలీవుడ్ స్టార్ శార్వరి తన కెరీర్ బెస్ట్ మూవీ ఆల్ఫా షూటింగ్‌కి సిద్ధమవుతున్నారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ సినిమాగా తెరకెక్కుతోంది ఆల్ఫా. ఆలియా భట్ ఈ సినిమా సెట్స్ లో ఆల్రెడీ జాయిన్ అయ్యారు. ఇప్పుడు శార్వరి వంతు వచ్చింది. శార్వరి సోషల్ మీడియాలో హాట్ మండే మోటివేషన్‌ని పోస్ట్ చేశారు

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838